క్లుప్తంగా

పొంగులేటికి నాయకుల శుభాకాంక్షలు

కల్లూరు: ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కో కన్వీనర్‌గా నియమించిన సందర్భంగా కొండూరు సుధాకర్, మువ్వా విజయబాబుల ఆధ్వర్యంలో మండల నాయకులు పొంగులేటిని హైదరాబాద్‌లో తన నివాసంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. కాటేపల్లి కిరణ్‌కుమార్, యాసా వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

కారేపల్లి: మండల పరిధిలోని మొట్లగూడెం, చింతలపాడు, రేలకాయలపల్లి గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీ వైరా నియోజక వర్గ నాయకులు ధరావత్ రామ్మూర్తినాయక్ ఆధ్వర్యంలో పార్టీలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం వెంకటేశ్వర్లు, ధరావత్ భద్రునాయక్, పురం గోవర్ధన్, బుగ్గ సురేందర్, పవన్ కళ్యాణ్, భూక్యా బాలు, భూక్యా భద్రు, కుసులూరి వీరయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలు ఇవ్వాలి

బోనకల్: ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న బంజరాయి భూములకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని గిరిజన సంఘం నాయకులు మంగళవారం ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, ఎంపీడీఓ వేణుమాధవ్‌లకు వినతిపత్రాన్ని అందజేశారు. అలాగే అర్హులైన గిరిజనులకు ట్రైకార్ రుణాలను ఇవ్వాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు పంతులు, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గుగులోతు రమేష్, ఎంపీటీసీ కందిమళ్ల రాధ, కోఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, సర్పంచ్ చిలకా వెంకటేశ్వర్లు, నాయకులు బానోతు నాగేశ్వరరావు, మాన్య, రవుజా పాల్గొన్నారు.

ట్రై సైకిల్ వితరణ



సైకిల్ అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కొణిజర్ల: మండల పరిధిలోని తనికెళ్ల హరిజన వాడ ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి చదువుతున్న దివ్యాంగ బాలుడు సిమ్మసత్తి శివ తేజకు చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ట్రైసైకిల్, స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్ వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు నవీన్, రషీద్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చింతకాని: మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో సీఎం సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ మండలాధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎల్పీ నేత, మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసుతో మంజూరైన రూ.83 వేల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంభం వీరభద్రం, ఆలస్యం బస్వయ్య, కంభం నాగేశ్వరరావు, నాగయ్య, ముత్తినేని వెంకటేశ్వర్లు, దేశబోయిన శ్రీను, మేకల వెంకటేశ్వర్లు, యల్లంపల్లి చిన్న అప్పారావు, ఏసు, గోపయ్య, ఎర్రబోయిన పుల్లయ్య పాల్గొన్నారు.

నూతన పీఆర్సీ కమిటీని ఏర్పాటు చేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎర్రుపాలెం: ప్రభుత్వం నూతన పీఆర్సీ కమిటీ ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయ సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు బండారు నాగరాజు, అనుమోలు కోటేశ్వరరావులు డిమాండ్ చేశారు. మంగళవారం మండలకేంద్రంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోస్టర్ల ఆవిష్కరణలో వారు మాట్లాడారు. బుధవారం నిర్వహించనున్న ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. నూతన విద్యావిధానం అమలు చేయాలని, ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు వెంటనే కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు హనుమంతరావు, ముత్తయ్య, భాష్‌సస్, కంచర్ల శ్రీనివాసరావు, సైదారావు, సుబ్బరామరాజు, శేఖర్, భాస్కర్, వీరన్న, కృష్ణప్రసాద్, పుష్పవతి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమీకృతం.. అసంపూర్ణం

మధిర మార్కెట్‌లో కనీస వసతులు కరువు

- 71 దుకాణాలకు గాను.. 28 షాపుల్లోనే విక్రయాలు
- బేరాలు లేక దుకాణదారుల సతమతం
- మూడు పూలు, ఆరు కాయలుగా ప్రైవేట్ మార్కెట్



సమీకృత మార్కెట్‌లో ఖాళీగా షాపులు



సమీకృత వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ముఖద్వారం

మధిర: మధిర పట్టణ నడిబొడ్డున రూ.4.50 కోట్ల నిధులతో నిర్మించిన సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ వినియోగదారులు లేక వెలవెలబోతుంది. గతంలో పట్టణంలోని పశువుల ఆస్పత్రి సమీపాన రైతు బజార్, ప్రైవేట్ కూరగాయల మార్కెట్లు ఉండేవి. అతర్వాత అన్నీ ఒకే చోట ఉండాలనే భావనతో రూ.4.50 కోట్ల నిధులను మంజూరు చేయగా, భవనాలు నిర్మించినా మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీరు తదితర సౌకర్యాలను కల్పించలేదు. ఇలా పనులు పూర్తి స్థాయిలో కాకముందే హడావిడిగా మార్కెట్‌ను ప్రారంభించారు. మొత్తం 71 దుకాణాలను రైతులకు కేటాయించారు. అయితే, రైతులకు అద్దె, అడ్వాన్స్ లేకున్నా ఏడాది పొడవునా పంట పండే అవకాశం లేకపోవడంతో దుకాణాలు మూసి ఉంటున్నాయి. ఇంకొందరు అగ్రిమెంట్ చేసుకున్న వ్యాపారులు మాత్రమే సమీకృత మార్కెట్‌లో దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో చాలామందికి గిట్టుబాటు కాక పక్కకు వైదొలిగారు.

అడుగడుగునా లోపాలు

సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌లో ఒక్క నాన్ వెజ్ దుకాణం కూడా లేదు. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేకపోవడంతో దుకాణదారులు, వినియోగదారులకు తీవ్ర అసౌకర్యంగా ఉంది. కనీసం తాగునీటి సదుపాయం కూడా కల్పించలేదు. మున్సిపల్ అధికారులు దుకాణదారుల నుంచి రూ.10వేలు అడ్వాన్స్, నెలకు రూ.3వేలు చొప్పున అద్దె తీసుకుంటున్నా సౌకర్యాలు కల్పించలేకపోయారు. ఏటా గతంలో ఈ దుకాణదారులు మున్సిపాలిటీకి రూ.1,300 పన్ను చెల్లించగా ఇప్పుడు రూ.36వేలు చెల్లించాల్సి వస్తుంది. దీంతో పెద్దగా ఆసక్తి చూపడంలేదు. ఇవన్నీ పక్కనపెడితే అధికారుల పర్యవేక్షణ లేక.. కనీసం ధరలు రాసే వారు కూడా రాకపోవడంతో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహారం సాగుతోంది.

ప్రైవేట్ మార్కెట్ నిర్వహణ

సమీకృత మార్కెట్‌లో నిర్వహణలో లోపాలతో వ్యాపారులు వైదొలుగుతుండడంతో కొద్ది దూరంలోనే ప్రైవేట్ స్థలంలో ప్రజా రైతు బజార్ పేరిట రేకుల షెడ్లు నిర్మించారు. అక్కడ సుమారు 40 దుకాణాలను ఏర్పాటు చేసి రూ.5వేల అడ్వాన్స్, నెలకు రూ.2,500 అద్దె ప్రకటించాడు. దీంతో వ్యాపారులు మొగ్గు చూపారు. రోడ్డుకు సమీపాన ఉన్న ఈ మార్కెట్‌లో ఒక్కో దుకాణదారుడు రెండు, మూడు రకాల కూరగాయలను మాత్రమే విక్రయించేలా నిర్ణయించుకోవడమే లాటరీ విధానంలో నెలకో సారి షాపులు మార్చుకుంటున్నారు. అలాగే, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు కల్పించడంతో వినియోగదారులంతా ఇటే మొగ్గు చూపుతున్నారు.



ప్రజా రైతుబజార్‌లో కోలాహలం..

అద్దె తగ్గించాలి



సమీకృత మార్కెట్‌లో మౌలిక వసతులు కల్పించి అద్దె తగ్గించాలి. అలాగే, కేటాయించిన దుకాణాలను అందరూ తెరిచేలా చూస్తూ నాన్ వెజ్ మార్కెట్ కూడా ఏర్పాటుచేయాలి. వినియోగదారులు వచ్చేలా అధికారులు పర్యవేక్షిస్తూ మాలాంటి వారికి లాభం ఉంటుంది.

– పి.సాంబశివరావు, సమీకృత మార్కెట్ కమిటీ చైర్మన్

అన్ని వసతులు ఉన్నాయి



ప్రజా రైతు బజార్‌లో దుకాణదారులు, వినియోగదారులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు ఉన్నాయి. తక్కువ లాభాలతోనే చిరు వ్యాపారులు కూరగాయల విక్రయం చేపడుతున్నారు. దీంతో ప్రజలు ఎక్కువ మంది ఈ మార్కెట్ వైపునకే వస్తున్నారు.

– ఎస్.రామకృష్ణ, ప్రజా రైతుబజార్ మార్కెట్ కార్యదర్శి

అక్కడ బేరాలు లేవు..



సమీకృత మార్కెట్‌లో దుకాణాన్ని ఏర్పాటు చేశా. కానీ అక్కడ బేరాలు లేవు. కనీసం రోజువారి కూలి గిట్టుబాటు కావడం లేదు. దీంతో ప్రజా రైతుబజార్‌లో ఒక దుకాణాన్ని ఏర్పాటు చేసుకున్నాను. ఇక్కడ అద్దె తక్కువగా ఉండడంతో బేరాలు కూడా బాగున్నాయి.

– బొబ్బిళ్లపాటి భాగ్యమ్మ, వ్యాపారి

ప్రైవేట్‌లో ధరలు తక్కువ..



సమీకృత మార్కెట్ కంటే ప్రైవేట్ మార్కెట్‌లోనే ధరలు కాస్త తక్కువగా ఉన్నాయి. వ్యాపారులు ముందుగానే మాట్లాడుకుని ఒక్కొక్కరు కొన్ని రకాల కూరగాయలే విక్రయిస్తున్నారు. దీంతో అందరికీ బేరం ఉంటోంది. మాకు తక్కువ ధరకు కూరగాయలు లభిస్తున్నాయి.

– అశోక్, ద్రాక్షవల్లి, మాటూరు

నాలుగేళ్ల ఉపాధి పనులపై సామాజిక తనిఖీ



ప్రజా వేదికలో పాల్గొన్న ఏపీడీ శిరీష, అధికారులు

తల్లాడ: గత నాలుగేళ్లలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై తల్లాడలో మంగళవారం మండల స్థాయి ప్రజా వేదిక నిర్వహించారు. డీఆర్‌డీఏ ఏపీడీ దేవరపల్లి శిరీష, కల్లూరు ఏపీడీ లలితకుమారి, ఎంపీడీఓ రవీంద్రరెడ్డి సమక్షాన రైతు వేదికలో ఓపెన్ ఫోరం నిర్వహించగా, వర్షం కారణంగా కూలీలు, ప్రజలు హాజరుకాలేదు. నాలుగేళ్లకు సంబంధించి రూ.18.50 కోట్ల పనులపై గ్రామాల్లో సభలు నిర్వహించాక మండల స్థాయిలో నిర్వహించిన ఓపెన్ ఫోరంనకు కూలీలు, ప్రజలు రాకపోవడంతో నామమాత్రంగానే వచ్చిన సిబ్బందితో పూర్తిచేశారు. ఈ సందర్భంగా మస్టర్లలో తప్పులు, పలు చోట్ల కొలతల్లో తేడా, సంతకాలు లేకుండానే వేతనాలు చెల్లింపు తదితర లోపాలు బయటపడడంతో బాధ్యులైన వారి నుంచి రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, ఎంపీఓ కె.శ్రీదేవి, ఏపీఓ కోటయ్య, ఎస్ఆర్‌పీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ కార్యక్రమం

ముదిగొండ: మండలపరిధిలోని వనంవారికిష్టాపురంలో లేబర్‌కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ఎస్‌పీసీ ద్వారా ఇస్తున్న శిక్షణ కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కార్మిక శాఖ ద్వారా అందించిన హెల్మెట్, బ్యాగులను ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, ఎంపీటీసీ దమ్మాలపాటి సరస్వతిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీసీ ప్రతినిధి రాంబాబు, కార్మికసంఘం నాయకులు వెంకటేశ్వర్లు, సతీష్, శ్రీహరి పాల్గొన్నారు.

వాడీవేడిగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సుధీర్ బాబు

బోనకల్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం వాడీవేడిగా జరిగింది. ఎంపీపీ కంకణాల సౌభాగ్యం అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రజాప్రతినిధులు పలు శాఖల అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికి పరిష్కారం కావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చొప్పకట్లపాలెం సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు ఇటీవల అకాల వర్షాల వలన దెబ్బతిన్న మొక్కజొన్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన సాయం జాబితాలో తన పేరు ఎలా వచ్చిందని వ్యవసాయాధికారి అబ్బూరి శరత్‌బాబును నిలదీశారు. గ్రామానికి చెందిన కొందరు సర్పంచ్, అధికారులు కుమ్మక్కై పరిహారం సొమ్మును కాజేశారని ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు సమగ్ర నివేదికను ఇవ్వాలన్నారు. ఈ మేరకు పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. ఎంపీడీఓ వేణుమాధవ్, జెడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు, ఆర్ఐ సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ బందం శ్రీను, ఏఎస్సై నాగరాజు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన



మధిర: అవగాహన కల్పిస్తున్న ఏఎన్ఎం

మధిర: మధిర పట్టణంలోని హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. పరిశుభ్రత ఆవశ్యకతను వివరించారు. ఈ నెల 20న నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ప్రతి విద్యార్థి నులిపురుగుల టాబ్లెట్లు వేసుకోవాలని ఏఎన్ఎం విజయకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఎన్.విజయ శ్రీ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

చింతకాని: సీజనల్ వ్యాధులపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ తోళ్ల వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని లచ్చగూడెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని వంట కార్మికులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారి మోదుగు శ్యాంసన్, మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, కేజీబీవీ ఎస్ఓ కాంతకుమారి, పీహెచ్‌సీ సీహెచ్ఓ వీరేందర్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, ల్యాబ్ టెక్నీషియన్ సైదులు, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: తల్లాడ మండల పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై టాస్క్ ఫోర్స్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీడీఓ రవీంద్రరెడ్డి, సీహెచ్ఓ భాస్కర్, సూపర్‌వైజర్ పెద్ద పుల్లయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రోజా కుమారి, బేగం, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

'సీఈఐఆర్'ను వినియోగించుకోవాలి

చింతకాని: సెల్‌ఫోన్ దొంగిలించినా, ఎక్కడైనా పోగొట్టుకున్నా వాటిని గుర్తించేందుకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఈఐఆర్ సేవల్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఎస్సై పొదిల వెంకన్న తెలిపారు. మండల పరిధిలోని మత్కేపల్లి గ్రామానికి చెందిన గోద గోపీ పోగొట్టుకున్న ఫోన్‌ను స్థానిక పోలీసులు సీఐఈఆర్ ద్వారా ఫోన్‌ను రికవరీ చేసి సదరు యువకుడికి మంగళవారం అందజేశారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, కానిస్టేబుల్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల రాస్తారోకో

తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మె కొనసాగుతోంది. ఈ మేరకు మంగళవారం రాస్తారోకోలు, ర్యాలీలతో నిరసన తెలిపారు. వైరాలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



కల్లూరు: జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న కార్మికులు



ఎర్రుపాలెం: ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు



వైరా: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదుట ఆందోళన..

జూనియర్ కాలేజీకి అనుమతులపై హర్షం

వేంసూరు: వేంసూరు మండలంలో హెటిరో డ్రగ్ అధినేత, ఎంపీ బండి పార్థసారధిరెడ్డి తల్లి బండి సోమకాంతమ్మ పేరుతో కందుకూరులో నిర్మాణం చేపడుతున్న జూనియర్ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు జారీ చేయడంపై స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మంగళవారం హర్షం వ్యక్తం చేస్తు సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్రా సరిహద్దు ప్రాంతంలో వెనుకబటుకు గురైన విద్యార్థులకు ఉన్నత విద్యే లక్ష్యం కృషి చేస్తున్న బండి పార్థసారధిరెడ్డి సేవలను పలువురు కొనియాడారు.

హాజరుశాతాన్ని పెంచాలి



విద్యా ప్రమాణాలను పరిశీలిస్తున్న ఎంపీపీ

కల్లూరు రూరల్: ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన పాటిస్తూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడానికి కృషిచేయాలని ఎంపీపీ బీరవెల్లి రఘు, ఎంఈఓ దామోదర్ ప్రసాద్ కోరారు. మంగళవారం మండల పరిధిలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, డ్రాప్ అవుట్ లేకుండ చూడాలన్నారు. అనంతరం వసతులు పరిశీలించారు.

వాసిరెడ్డి రామనాథంకు సన్మానం

సత్తుపల్లిటౌన్: టీడీపీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్‌గా వాసిరెడ్డి రామనాథం ఖమ్మంలో మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పలువురు సన్మానించి అభినందనలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పోట్రు సరస్వతి, సీనియర్ నాయకులు పోట్రు రామారావు, రాంబాబు, రమ్య, రమేష్ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



నిల్వ నీటిని పారబోస్తున్న సిబ్బంది

చింతకాని: వర్షాకాల సీజన్ దృష్ట్యా గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సర్పంచ్‌లు తెలిపారు. మండలంలోని పలు గ్రామాల్లో డ్రైడే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్ల పరిసరాల్లోని నీటితొట్లు, పాత కూలర్లు, రోళ్లు, పాత టైర్లలో నిల్వనీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాములు నాయక్

ఏన్కూరు: రైతులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉందని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో మంగళవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా పథకాలు ప్రవేశపెట్టి బీడు భూములకు సాగునీరు అందించారన్నారు. మూడు గంటల విద్యుత్ చాలు అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను రైతులందరూ తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. కాంగ్రెస్, టీడీపీ హయాంలో విద్యుత్ కోతలతో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, ముదిగొండ, బషీర్‌బాగ్‌లలో రైతులను కాల్చివేసినట్లు తెలిపారు. రైతులను ప్రోత్సహిస్తున్న బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే రాములు నాయక్ అధ్వర్యంలో పలు గ్రామాల నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటీ చైర్మన్ రత్నం, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరావు, ఎంపీటీసీ చీరాల కృష్ణవేణి, లక్ష్మా నాయక్, నాయకులు బాణోతు సురేష్ నాయక్, భూక్యాలాలు, సర్పంచ్‌లు, రైతులు పాల్గొన్నారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే జైలుకే..



అవగాహన కల్పిస్తున్న ఎంవీఐ వెంకటపుల్లయ్య

సత్తుపల్లిటౌన్: వాహనాలను మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులు జైలుకు వెళ్లాల్సి వస్తుందని సత్తుపల్లి ఎంవీఐ సంగం వెంకటపుల్లయ్య అన్నారు. సత్తుపల్లి రవాణా శాఖా కార్యాలయంలో వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు జ్ఞానేంద్రియలు అన్ని పని చేయాలని, నిర్లక్ష్యం వహించినా ప్రాణాలకు ముప్పు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖా సిబ్బంది పాల్గొన్నారు.

కమిటీలతో పార్టీ బలోపేతం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ బొందయ్య

సత్తుపల్లిరూరల్: నియోజకవర్గంలోని అన్ని మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ సెల్ కమిటీలను ఏర్పాటు చేయాలని, పార్టీ బలోపేతానికి ఎస్సీ సెల్ కమిటీలు పూర్తి స్థాయిలో నిర్మాణం చేయాలని కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ బొడ్డు బొందయ్య పిలుపునిచ్చారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌లో జిల్లాలో ఎస్సీ సెల్ సదస్సు ఉంటుందన్నారు. పార్టీ విజయానికి కష్టపడి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొండూరు కిరణ్, మండల చైర్మన్లు సురేష్, వెంకటేశ్వర్లు, కాంతారావు, కృష్ణ, అశోక్, సత్తుపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జొన్నలగడ్డ శ్రీనివాసరావు, బీరా అబ్బులు, రవీందర్, నాయకులు ఉదయ్, నాగభూషణం, ఇశ్రాయేల్, పెద్దవీరయ్య తదితరులు పాల్గొన్నారు.


భూ వివాదం కేసులో ముగ్గురి అరెస్ట్

చింతకాని: భూవివాదంలో ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్టు ఎస్సై పొదిల వెంకన్న మంగళవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నాగిలిగొండ గ్రామంలో భూమికి సంబంధించి గత నెలలో ఘర్షణ చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ మేరకు నిందితులు పంది రాములు, మధుసూదన్‌రావు, సామ్రాజ్యంలను అరెస్ట్ చేసినట్టు ఎస్సై తెలిపారు.

నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

చింతకాని: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ తోళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో నులిపురుగుల నివారణ దినోత్సవంపై మంగళవారం మండల టాస్క్‌ఫోర్స్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఐకేపీ, అంగన్‌వాడీ, వైద్య, విద్య, మండల పరిషత్ ఉద్యోగులు సమిష్టిగా పాల్గొని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ మోదుగు శ్యాంసన్, ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్, ఐకేపీ ఏపీఎం తిరుమలరావు, పీహెచ్‌సీ సీహెచ్ఓ వీరేందర్, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, ఐసీడీఎస్, ఐకేపీ, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా పండుగ



పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు

మధిర/ముదిగొండ: గిరిజనుల పండుగయిన సీత్లా వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీత్లా భవానీ మాతలకు పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. అనంతరం దాటుడు కార్యక్రమం నిర్వహించి వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండాలని మొక్కుకున్నారు.